# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 18 ఫిబ్రవరి 2025


## జీవితంలో నిలదొక్కుకొనేందుకు

# పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యార్థులకు హితవు పలికారు.సోమవారం బి హెచ్ ఈ ఎల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు . పదవ తరగతి క్లాస్ రూమ్ ని సందర్శించి పిల్లలతో మాట్లాడి పదవ తరగతి పరీక్షలపై అవగాహనా కల్పించారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు.జీవితంలో ని లదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు.ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల కిచెన్ రూమ్ ను, మధ్యాన్న భోజనం నాణ్యత ను పారిశీలించారు . పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కంప్యూటర్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు . పాఠశాలలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు .చదువులో వెనుక ఉన్న విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డి ఈ ఓ వెంకటేశ్వర్లులు ,తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి , ఏం ఈ , ఓ పి పి రాథోడ్ ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు తాదిరారులు పాల్గొన్నారు.



## భోజనం నాణ్యతను రాజీ పడేదిలే ..... గర్భిణులు, బాలింతల కోసం. నాణ్యమైన ఆహారం అందించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...గర్భిణులు, బాలింతల కోసం తయారుచేసిన భోజనం నాణ్యతకు రాజీ పడేది లేదని. ఇప్పుడు అందుతున్న భోజనము చాలా నాణ్యతగా ఉన్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం



జిల్లా కేంద్రంలోని పిల్లికొటాల్లో ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. పేడియాట్రిక్ వార్డు, ఐ సి వార్డు, గైనిక్ ఆపరేషన్ వార్డులను సందర్శించారు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లను నాణ్యమైన భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు రోగులునాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తున్నారని కలెక్టర్ కు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం క్యాంటీన్లో ఆహారపార్థాలను నాణ్యతను పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకుండా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని చెప్పారు. అనంతరం రోగులకు ఏ ఆహారము వడ్డింస్తునారో అదే ఆహారము వడ్డించమని చెప్పి ఉన్నత వైద్యులతో కలసి భోజనము చేశారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శివ దయాల్, ఆర్ఎంఓ షర్మిల ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్, గైనిక్ హెచ్ ఓ డి లు సునీత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం దొంగల ధర్మారం గ్రామంలో జరుగుతున్నటువంటి డిజిటల్ క్రాప్ సర్వే విధానాన్ని రామాయంపేట ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ క్రాఫ్ సర్వే నిమిత్తం ప్రత్యేకంగా రూపొందించినటువంటి యాప్ నందు రైతుల యొక్క పంట విస్తీర్ణం వారిగా సర్వే నంబర్ వారిగ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రాల్లో పర్యటిస్తూ పంటల విస్తీర్ణాన్ని నిక్షిప్తం చేయడం జరుగుతుందని ఈ విధానం వల్ల రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అదేవిధంగా మండల వ్యాప్తంగా ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు ఖచ్చితమైనటువంటి వివరాలను రూపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అదేవిధంగా వివిధ రకాల పంటలు పండిస్తున్నటువంటి రైతుల యొక్క వివరాలను తెలుసుకొనవచ్చని అదేవిధంగా రాబోవు సీజన్లో రైతులకు అవసరమైనటువంటి ఎరువులు విత్తనాలు మోతాదును అంచనా వేయడానికి రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడానికి ముందస్తుగానే ప్రణాళిక రచించుకోవడానికి ఈ డిజిటల్ క్రాఫ్ సర్వే ఎంతో గానో ఉపయోగపడుతుందని తెలిపారు మండల వ్యాప్తంగా రామయంపేట ,కాట్రియాల ,అక్కన్నపేట, దొంగల ధర్మారం గ్రామాలను డిజిటల్ క్రాప్ సర్వే నిమిత్తం ఎంపిక చేయడం జరిగిందని మిగతా గ్రామాల్లో ఆఫ్ లైన్ విధానం ద్వారా పంటల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని రైతులు తప్పకుండా తమ విస్తీర్ణంలో గల భూమిలో ఏ పంటలు వేశారనే విషయాలను తప్పనిసరిగా తమ క్లస్టర్ పరిధిలో గల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలని ఈ డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయి కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు

### - పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు



కొండాపూర్ మెజర్ న్యూస్ : ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా గుట్టలను తవ్వుతున్న వారిపై చర్య తీసుకోవాలి. మండల రెవెన్యూ అధికారులపై చర్య తీసుకోవాలి. ఎలాంటి మైనింగ్ పర్మిషన్ లేకుండా గుట్టలను తరలిస్తు వెంచర్ గా మారుస్తున్న వారిపై చర్య తీసుకోవాలని ఆధ్వర్యంలో ఏ ఓ గారికి వినతిపత్రం జరిగిందనీ పి డి ఎస్ యు ప్రోగ్రెసివ్ డెమోక్రసీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మాందాపూర్ గ్రామం కొండాపూర్ మండలం లో గల 98 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గల గుట్టలను తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని పలుమార్లు ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న ఎమ్మార్వో పై చర్య తీసుకుని అక్రమ వెంచర్నిర్మానం చేస్తున్న వెంచర్ యజమాని కృష్ణంరాజు క్రిమినల్ కేసు పెట్టాలని AO గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు, కెసిఆర్ గారి పేరు పైన మొక్కను నాటి, కేక్ కట్ చేసి ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగం రాఘవులు, పార్టీ సీనియర్ నాయకులు సిద్ద రెడ్డి, భూతుకూరి సుభాష్, వెంకట్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాదుళ్ళ, మాజీ సర్పంచులు, గజవాడ నరసింహులు, శంకర్ గౌడ్, ప్రకాష్, విట్టల్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాకూబ్, పార్టీ శ్రేణులు నీల కంటి విట్టల్, భూమిరెడ్డి, విట్టల్ నాయక్, ఆగమయ్య, దుర్గేష్, ర్యాఖల శ్రీనివాస్, అంబటి వెంకట్, చిమ్మ రాములు, మహేష్, అశ్విన్ కుమార్, మహబూబ్, మల్లేశం, చిన్న కట్ట మల్లేశం, ప్రశాంత్, అట్కారి అభి, పండు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి ప్రాథమికోన్నత పారశాలను

### సందర్శించిన జిల్లా విద్యాదికారి శ్రీనివాస్ రెడ్డి



మర్కుక్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పైన అన్ని విషయ అంశాలలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సలహాలువ సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో వెంకటేష్, రామకృష్ణ రెడ్డి, తదితరులున్నారు.

## దామరచెరువులో

## కెసిఆర్ జన్మదిన వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : బి ఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఎన్నో కోట్ల మంది కోరికను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావాలని యావత్ తెలంగాణ కోరుకుంటుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకొని ఆయన పుట్టినరోజు గిఫ్ట్ గా ఇస్తామని పేర్కొన్నారు.

## డి.సి.ఎస్ ద్వారా ఆన్లైన్ పంటల వివరాలు నమోదు



కోహెడ మేజర్ న్యూస్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్ రెడ్డి సోమవారం డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యాసంగిలో 2024-2025 నుంచి రైతులు సాగు చేసిన పంట వివరాలు డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా ఆన్లైన్లో పంట వివరాలు చేపట్టడం జరిగిందన్నారు.రోజూ వారిగా మిగతా గ్రామాలల్లో ఆన్లైన్ పంట వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఆన్లైన్ సర్వే ద్వారా పంటలు కొనుగోలు ఎరువులు విత్తనాలు ప్రణాళికకు ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు వట్టిపల్లి మాధవరెడ్డి,ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి,దయ్యాల మహేందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లూరు గ్రామంలో

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో బీ ఆర్ స్ పార్టీ గ్రామం కమిటీ అధ్యక్షులు నకీర్తి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, నర్సింగ్ రావు, భీమ్ రావు, కృష్ణ, బిక్షపతి, విజయ్, కుమార్, రాజు, వెంకటేష్, ఆంజనేయులు, యాదగిరి, రమేష్, బాలకృష్ణ, పోచయ్య, దుర్గయ్య, నిమలయ్య, శంకరయ్య, నర్సింలు, బాలేష్, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ.జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.తాజామాజీ సర్పంచ్ కర్రోల్ల కనకయ్య,కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు,కేక్ కట్ చేసి కెసిఆర్ కు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ జైకెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ చేసిఒకరికొకరు స్వీట్లుపంచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజిరెడ్డి,పార్టీ అధ్యక్షులు చంద్రం,పీఏసీఎస్ డైరెక్టోర్ యాదయ్య,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,దుర్గారెడ్డి,రాజాగౌడ్,ప్రభాకర్ రెడ్డి,లక్ష్మా రెడ్డి,శ్రీనివాస్,సంతోష్ కుమార్,రాజ శేఖర్,బీరప్ప,రాజు,కర్ణాకర్,మల్లేశం,నర్సింలు,సలీం,సాయిబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలి

### పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లో పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రం ఇవ్వడంతోపాటు ప్రచారం నిర్వహించారు... బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.. నిరుద్యోగుల తరఫున ప్రశ్నించే గొంతును అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బొగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి

## దంపతులకు ఆత్మీయ ఘన సన్మానం!!



అమీనుపూర్ మేజర్ న్యూస్....అమీనుపూర్ మున్సిపాలిటీ 13 వార్డు పరిధిలోని మల్లారెడ్డి నగర్ కాలనీలో జరిగిన ఆత్మీయ సభలో అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి , తాజా మాజీ కౌన్సిలర్ జి. లావణ్య దంపతులను మల్లారెడ్డి నగర్ కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో అయిదు సంవత్సరాల తమ పదవీ కాలంలో 13 వార్డులో ముఖ్యంగా మల్లారెడ్డి నగర్ కాలనీలో ఎక్కువ పనులు పూర్తి చేసి తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అన్ని రోడ్లను సి సి రోడ్లు వేయించడం, డ్రెయినేజీ లైన్స్, మంచి నీటి పైప్స్ వేయించడం, 15 లక్షల రూపాయల సొంత నిధులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి కాలనీవాసుల అభిమానాన్ని పొందిన తాజా మాజీ కౌన్సిలర్ జి. లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు ఎప్పటికీ గుర్తుంటారని కాలనీవాసులు అన్నారు. మీరు ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేయటానికి సంసిద్ధంగా వున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని నాయకులు, కాలని ప్రజలు పాల్గొన్నారు.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో ఈనెల 19న శివాజీ జయంతి ఉత్సవాలు



సిద్ధిపేట:మేజర్ న్యూస్:శివాజీ జయంతి ఉత్సవాలు జరుగుతాయని హిందూ వాహిని రాష్ట్ర సంపర్క సహసంయోజక్ భూమి రెడ్డి తెలిపారు.సోమవారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో హిందూ వాహిని ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భూమి రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో పాశ్చాత్య సంస్కృతి తాండవం చేస్తుందని యువత విదేశీ కల్చర్ లో భాగంగా మత్తు మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు.దేశంలో కుటుంబ వ్యవస్థ బలంగా ఉన్న రోజుల్లో మన సంస్కృతి సంప్రదాయాలు అద్భుతంగా ఉండేవని రానురాను కుటుంబ సాంప్రదాయం కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు.కాబట్టి యువత దేశ జాతీయ నాయకుల,పురాణ పురుషుల యొక్క చరిత్ర,త్యాగాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.శివాజీ తల్లి జిజియా మాతా తన కొడుకును ధర్మం వైపు దేశ రక్షణ వైపు అడుగులు వేయించి ఈ దేశాన్ని హిందూ ధర్మాన్ని హిందూ సమాజాన్ని కాపాడే విధంగా తయారు చేసిందని చెప్పారు. అదేవిధంగా ప్రతి తల్లి తన పిల్లలకు కుటుంబ విలువలు మన సంస్కృతి సాంప్రదాయం నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈనెల 19న సిద్ధిపేట పట్టణంలో శివాజీ జయంతి ఉత్సవాలు బైక్ ర్యాలీ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కాబట్టి ఇది మనందరి పండుగగా భావించి ఈ ధర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తలుగా అప్పాల ప్రసాద్,కమలానంద భారతి స్వామి వస్తున్నారని వారు చెప్పే అమూల్యమైన ప్రసంగాలు విని దేశాన్ని ధర్మాన్ని కాపాడడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ బస్వరాజు సత్యం, బండి కిరణ్,లక్ష్మణ్,సందీప్,కిరణ్, శివారెడ్డి,ప్రదీప్,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని దుద్దెడ శంభు దేవుని ఆలయంలో మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు దేవాలయంలో కేసీఆర్ పేరుమీద బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయం ఆవరణలో మొక్కలు నాటి కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ మాజీ ఎంపీపీలు దుర్గయ్య కనకయ్య లతో కలిసి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం సాధించేందుకు కేసిఆర్ తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు పేర్కొన్నారు రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల అధికారంలో ఉండి సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ దేనాని వారన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించారు ధర్మాత్ముడు కల్వకుంట చంద్రశేఖర్ రావు అని వారు పేర్కొన్నారు నేటి ప్రభుత్వము 14 నెలల కాలంలోనే ప్రజలు శతకోటి బాధలు అనుభవిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పక తప్పని అన్నారు వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వారి మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు తిరిగి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారని వారు పేర్కొన్నారు శంభు దేవుని ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మంద శ్రీనివాసరెడ్డి రామ్మోహన్ శ్రీనివాస్ గౌడ్ గోనె శ్రీనివాస్ బాలాజీ గొట్టే ఐలయ్య నీల వెంకటేష్ సురేందర్ రెడ్డి నరసింహారెడ్డి సుధాకర్ రమేష్ రామకృష్ణారెడ్డి యాదగిరి మహిపాల్ రెడ్డి రవీందర్ భాస్కర్ ముత్యం తిరుపతి ఆంజనేయులు భాను శివ అఖిల్ గౌడ్ మైసయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యని హత్య చేసిన భర్త : తూప్రాన్ సీఐ రంగా కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజు పల్లి వివరాల ప్రకారం సుమారు 3నెలలు క్రితం నుండి మధ్య ప్రదేశ్ కి చెందిన ఆదీవాసి అశోక్ మరియు అతని భార్య శివకాలి ఇద్దరు- కిరాయికి అటున్నారు. వారి ఇద్దరు కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు వారిద్దరు కూలి పని చేయగా వచ్చిన డబ్బులు ఎవరి దగ్గర వారే పెట్టుకునేవారు,అట్ట డబ్బులు విషయంలో ఆశోక్ తన భర్య శివకాలి 35 త్రాగడానికి డబ్బులు ఇవ్వమని గొడవ పెట్టుకునే వాడు. అశోక్ తన భార్య ను త్రాగడానికి డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించేవాడు. సోమవారం ఉదయం మా ఇంట్లో కిరాయికి ఉంటున్న జ్యోతి మిలగండి భర్త దుంబి మిల్లండి నా దగ్గరకు వచ్చి చెప్పింది ఏమనగా, మా పాత ఇంట్లో కిరాయికి ఉంటున్న శివకాలి తన చేతులుపై, కాళ్ళ పై, నోసటి పై రక్తగాయములుతొ చనిపోయి ఉన్నది. అని నాకు తెలుగా. నేను వెంటనే వెళ్ళి చూడగా నిజముగానే శివకాలి రామ్ కాలి చనిపోయి ఉన్నది. ప్రక్కనే రక్తపు మరకలు కలిగి ఉన్న ఒక కట్టి ఉన్నది. అక్కడే ఉన్న శివకాలి ఏ రామకాలి భర్త ఆశోక ను ఏమైనది అని అడంగా రాత్రి సమయములో తాగడానికి డబ్బులు ఇష్టమని నాభార్య శివకాలి అడుగగా ఇవ్వనందున, ఆవేశం తో కట్టెతొ నాభర్య తలపై, కాళ్ళపై చేతులుపై కొట్టగా. అట్టి రక్త గాయముతో అక్కడకక్కడే చనిపోయినది కేసు నమోదు చేసినట్లు సీఐ రంగా కృష్ణ, ఎస్సై శివానందం తెలిపారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలని యావత్ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని. అ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రభుత్వం విఫలమైందని. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం పక్కా అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు చల్మేటి నరేందర్, మాజీ ఎంపీపీ బీజ్జాసంపత్,మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి,పప్పులకిష్టారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మావురంరాజు,ఆకుల మహేష్, రంజిత్ గౌడ్,రాములు గౌడ్ ఎల్లం యాదవ్,నాయిని మహేష్, దుర్గయ్య, నర్సింలు, తాడం మల్లేశం, మంగ్యా నాయక్,కనకరాజు, రాజు నాయక్,వడ్ల శ్రీనివాస్,బండారి తిరుమల్,లింగం,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

*- 72 కిలోల కేకును కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి*





రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ 72వ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో సిద్దిపేట చౌరస్తా వద్ద 72 కిలోల కేక్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్, పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేశారని. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లారని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, సుభాష్ రాథోడ్, శ్యామ్, మల్లేశం దోమకొండ శ్రీనివాస్, ఎస్కే హైమద్, మల్యాల కిషన్ , రామారావు, శ్రీకాంత్ సాగర్, రాజు యాదవ్, కర్రి రమేష్ అసునోద్దీన్ , చింతల ఎస్పాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



మర్కుక్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మర్కుక్ లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఅర్ 71వ జన్మదినం సందర్భంగా పాములపర్తిలోని సీతరామాంజనేయ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ శ్రేణుల ఆద్వర్యంలో జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్,మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం యాదవ్,అజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసి ఫోరం మర్కుక్ మండలాద్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ తో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాద్యక్షులు మ్యాకల కనకయ్య,నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులు,మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మాధవి రాజిరెడ్డిగజ్వేల్ మార్కెట్ మాజీ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, మాజీ డైరెఅత్మకమిటి మాజీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య,సాయిని మహేష్, బీఆర్ఎస్ గ్రామాద్యక్షులు తడిసిన అజయ్ రెడ్డి, నీరుగంటి నరసింహులు నాయకులు మాదరి బాలనర్సయ్య,పత్తి అంజనేయులు,సుదాకర్ రెడ్డి,పాములపర్తి కరుణాకర్ , మహేష్ యాదవ్,సంతోష్ యాదవ్,సతీష్ గౌడ్,ప్రవీణ్,సాయి కుమార్ గౌడ్, బాను, తదితరులున్నారు

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్.ఏం.మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎంఎన్ఆర్ఇజిఎస్ లో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నరేగాలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగ్రవాల్ తో కలిసి డిఆర్డిఓ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సిసి రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డిఇలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పథకాన్ని సాధించిన రష్మిత రెడ్డిని అభినందించిన పోలీస్ కమీషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఆర్చరీ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ 2025 పోటీలలో బంగారు పతకం సాధించిన రశ్మిత రెడ్డి ని పోలీస్ కమీషనర్ అనురాధ సోమవారం రోజున తన కార్యాలయంలో అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి, ఆర్చరీ చాంపియన్షిప్లో మొదటి స్థానంలో నిలిచి స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మిత రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రశ్మిత రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ప్రోత్సహించిన పాప తండ్రి హెూంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మరియు వారి కుటుంబ



సభ్యులను అభినందించారు. రాబోవు రోజులలో జాతీయస్థాయిలో ఆర్చరీలో బంగారు పతకం సాధించి డిపార్ట్మెంట్ పేరు, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. పిల్లల మనోభావాలు తల్లిదండ్రులు తెలుసుకొని క్రీడల పట్ల ఆసక్తి ఉన్న పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా హెూంగార్డు అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వృక్షార్చనతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాదిరి పృథ్వీరాజ్.



పటాన్ చెరు మేజర్ న్యూస్...పటాన్చెరు పట్టణ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో హరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని హరితసేన ఇంచార్జ్ కార్తిక్ ఆధ్వర్యంలో వృక్షార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ మొక్కలు నాటుతూ, కేసీఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం కీలక పరిణామం అని, ఆయన మానసపుత్రిక అయిన హరితహారం ద్వారా రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దారని కొనియాడారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికైతేనే రాష్ట్రానికి శ్రీరామరక్ష లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ త్యాగాలను గుర్తుచేసుకుంటూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్ , జనార్ధన్ , అమరేందర్ రెడ్డి , కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో ఘనంగా నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాయికోడ్ లో సోమవారం నాడు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విట్టల్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకోని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ఉవ్వెత్తున ఎగిసిపడి పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్, ఎంపీపీ కో ఆప్షన్ నెంబర్ ఆబేద్ పటేల్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, యూత్ అధ్యక్షుడు అంజి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, పిఎసి చైర్మన్ హనుమంతు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అంజయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగేష్, నాయకులు సంగమేశ్వర్ పటేల్,కాశి బస్వరాజ్ పటేల్, సర్పంచులు, ప్రవీణ్ కుమార్, హనుమంతు, మరియు హన్మంతు రావు, తదితరులు పాల్గొన్నారు.

## సంచలన పథకాల సాధకుడు కేసీఆర్ అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం






మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం 17, ఫిబ్రవరి తెలంగాణ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రుస్తుంఆర్ట్ గ్యాలరీ లో "తెలంగాణ జాతిపిత కేసీఆర్" క్యాన్వాస్ చిత్రాన్ని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం సోమవారం రోజున అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పుట్టుకే తెలంగాణ రాష్ట్ర సంచలన చరిత్ర అన్నారు. అనచబడ్డ భూమిలోనే ఉప్పెనలా ఎగిసిపడ్డ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ అధినేత తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ రాష్ట్ర జాతిపితగా సుస్థిర పాలన కొనసాగి%శీ%దని కొనియాడారు.నిరుద్యోగ సమస్యలను ఉద్యోగ విమర్శలను అధిగమిస్తూ ఐకమత్యం తో ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తూ రైతు బిడ్డగా, రైతు బంధువుగా,రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్, శిశు సంరక్షా కేసీఆర్ కిట్టు, కంటివేలుగు, నీటి ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం గావిస్తూ పాడిపంటలతో బంగారు తెలంగాణకు బాటలువేస్తూ జాతీయ రాజకీయాల్లో అవినీతిపై విరుచుకపడుతూ మంచివైపు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ కు హ్యూమానిటి పెయింటర్ రుస్తుం కలర్ఫుల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్వి ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్యచిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, సాధిక్ మహ్మద్, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు..

## బయోమెట్రిక్ విధానం అమలు

### : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది హాజరు వివరాల నమోదు కోసం బయోమెట్రిక్ విధానం అమలులో కి తెస్తున్నట్లు జిల్లాకలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. బయోమెట్రిక్ యంత్రాల ఫిట్టింగ్ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశించి జిల్లా అధికారుల నుండి కింద స్థాయి సిబ్బంది వరకు బయోమెట్రిక్ విధానం లో హాజరు నమోదు చేసుకునేందుకు మరియు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పనులు పూర్తి చెయ్యాలని ఈడిఎం. ఆనంద్ కి తెలిపారు.

# ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి

● ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా తెలుసుకోవాలి ● ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్త పడాలి
● విధులపై అవగాహన కలిగి ఉండాలి ● పి ఓ డైరీ నీ మెయింటెన్ చేయడం
● పోలింగ్ కేంద్రం బయట ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి ● రిపోర్ట్స్ సమయానికి అందించాలి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అధికారులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి అన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రులలు, మరియు నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్ధవంతంగా నిర్వహించేలా ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికలలో ఓటు వేసేవారు అందరూ చదువుకున్న వారు కాబట్టి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎలా ఓటు వేయాలో వారికి పూర్తి అవగాహన ఉన్నా కూడా ఓటు వేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఎలా ఓటు వేయాలో చూపే ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పిఓ డైరీ మెయింటెన్ చేయడం, రిపోర్ట్స్ అందించడం సమయానికి చేయాలని, పోలింగ్ ఏజెంట్ల విధులు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల సీలింగ్ తదితర అన్ని రకాల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎలాంటి రిమార్క్ రాకుండా కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల పిఓలు, ఓపివోలు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో డిజిటల్ హ్యూమానిటీస్ పై అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం

● పాల్గొంటున్న గీతం మూడు ప్రాంగణాల అధ్యాపకులు ● ఆకట్టుకుంటున్న నిపుణుల ప్రసంగాలు.





పటాన్ చెరు మేజర్ న్యూస్ : గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో 'డిజిటల్ హ్యూమానిటీస్'పై నాలుగు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పాల్గొనేవారిని డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క శక్తివంతమైన రంగానికి పరిచయం చేయడం, విద్యావేత్తలు, పరిశోధకుల మధ్య బలమైన బోధనా పద్ధతి, సంభాషణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన డిజిటల్ హ్యూమానిటీస్ లో సమకాలీన ధోరణులను అన్వేషించడానికి, వారి బోధన, పరిశోధన పద్ధతులను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలు, పద్ధతులతో వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విభాగంలో పలు అంతర్దృష్టులు, నైపుణ్యాన్ని పంచుకునేలా విభిన్న వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, గీతం అధ్యాపకులకు మార్గదర్శనం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో పూణేలోని ఫ్లేమ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ మాయా కీలక ప్రసంగం చేశారు. 'భారతదేశంలో కొత్త చరిత్రను గుర్తించడం: డిజిటల్ ఆర్కైవ్స్, పబ్లిక్ హిస్టరీ'పై లోతైన అవగాహనను కల్పించడమే గాక, భారతదేశంలో డిజిటల్ హ్యూమానిటీస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిశాంత్ షాను ఉటంకిస్తూ, 'దేశంలో డిజిటల్ ఆధునికత విస్తృతంగా వైవిధ్య భరితంగా, అసమానంగా వస్తున్న నేపథ్యంలో జీవన పరిస్థితులు, శ్రమ, భాష ఎలా వేగంగా మారుతున్నాయో ప్రశ్నించడానికి, వాటి మ్యాప్ చేయడానికి డిజిటల్ హ్యూమానిటీస్ ను ఒక అవకాశంగా చూడాలి' అని ఆమె పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలను చర్చించడంలో, దాని చుట్టూ ఉన్న చర్చను తిరిగి మానవీకరించడంలో డిజిటల్ హ్యూమానిటీస్ ద్వంద్వ పనితీరును ప్రొఫెసర్ మాయ వివరించారు. మానవీయ శాస్త్రాలు, డిజిటల్, డేటా యొక్క భావనలు, ఈ రంగంలో డిజిటల్ ఆర్కైవ్ ల కీలక పాత్రను చర్చించారు. డిజిటల్ సాధనాల లభ్యతను నొక్కి చెబుతూ, అవి డిజిటల్ ఆర్కైవ్ ల సృష్టిని ఎలా సులభతరం చేస్తాయో, పరిశోధకులు, విద్యావేత్తలను ఎలా శక్తివంతం చేస్తామో డాక్టర్ మాయ వివరించారు. 0ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సదస్యులను స్వాగతించి, అతిథికి మొక్కను బహుకరించారు. గీతం మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన అధ్యాపకులంతా ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యక్రమ భావన, లక్ష్యాలను వివరించారు. మరో మూడు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆర్ట్ ఆర్కైవ్ నుంచి డాక్టర్ నూపూర్ దేశాయ్ 'డిజిటల్, ఆర్కైవింగ్'పై, గీతం అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ జోంధలే రాహుల్ హిరామాన్ లు 'క్రిటికల్ డిజిటల్ హ్యూమానిటీస్'పై, ఐఐటీ ఇండోర్ ప్రొఫెసర్ నిర్మలా మీనన్ 'బోధన, పద్ధతి' గురించి చర్చించనున్నారు.

## సంరక్షణ చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్.ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ లో జిల్లాలోని గజ్వేల్ మరియు మైలారం గ్రామం లో గల 28 హెక్టార్ల అటవీ భూమిలో నుండి వెళ్తున్నట్లు సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి మాట్లాడుతూ అన్నారు. ఇప్పటివరకు ఫారెస్ట్ రైడ్ యాక్ట్ లో ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. అలాగే జిల్లాలో గల అటవీ భూమి ఉన్న ప్రాంతాన్ని మొత్తం సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అటవీ భూమిలో కొత్త ప్లాంటేషన్ మరియు పాత మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. అటవీ అభివృద్ధి లో స్వచంద సంస్థల బాధ్యత చాలా ఉందన్నారు. పర్యావరణం కలుషితం నుండి అడవులు మనల్ని రక్షిస్తాయి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. జోజి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, ఎడి సర్వేల్యాండ్ వినయ్ కుమార్, వివిధ స్వచ్ఛంద సంస్థలు (ఎన్ జి ఓస్), యూత్ ఎడ్యుకేషన్ సేవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నర్సింలు, ప్రక్రుతి పర్యావరణ సంస్థ ప్రతినిధి ఈశ్వర్, ఆనంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి వెంకటేశం, శ్రేయాస్ సొసైటీ ప్రతినిధి అంజమ్మ తదిదరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి







రామచంద్రాపురం మేజర్ న్యూస్: స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు,సాధించిన రాష్ట్రాన్ని పది ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 జన్మదిన సంధ్బంగా భారతి నగర్ డివిజన్ లో గల ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ప్రాంగణం లో బి.ఆర్.ఏస్ పార్టీ పైలుపు మేరకు పలు కార్యక్రమాలు నిర్వహించిన బి.ఆర్.ఏస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి గారు, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి గారు,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య .వారు వృక్షారన కార్యక్రమం లో భాగంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం కేక్ కట్ చేసి ,రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు.గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆర్ గారే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఏస్ నాయకులు,కాలనీ అధ్యక్షులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 43 దరఖాస్తులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తురులు 43 దరఖాస్తులను అందజేశారని తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవెన్యూ శాఖ 15 ,సర్వే ల్యాండ్ 2, పంచాయతీ %డ% పి టి విభాగం 3, పంచాయతీరాజ్ 4, డి ఆర్ డి ఓ 1, మున్సిపల్ 2, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 4, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 6, వైద్య %డ% ఆరోగ్యశాఖ 3, ఎక్సైజ్ శాఖ 1, దరఖాస్తులుఅందాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు , ప్రజలు ,తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ అందజేత హాజరైన డి.ఐ.ఈ.ఓ.రవీందర్ రెడ్డి

సిద్దిపేట:మేజర్ న్యూస్: మహిళల అభివృద్ధితో దేశం పురోగతి చెందుతుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలికల విద్యకు మద్దతులో భాగంగా సిద్దిపేట జిల్లా లోని 60 మంది నిరుపేద విద్యార్థినిలకు స్కాలర్షిప్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సిద్దిపేట షోరూం హెడ్ శారిక్ షరీఫ్ లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు స్కాలర్షిప్స్ అందజేశారు.అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం సామాజిక సేవా కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఐదు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలల్లోని నిరుపేదలైన,తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థికంగా వెనుకబడిన 60 మంది విద్యార్థినిలను ఎంపిక చేసుకొని వారికి ఒక్కొక్కరికి ఎనిమిది వేల నుండి పదివేల రూపాయల వరకు సుమారు ఐదు లక్షల రూపాయల స్కాలర్షిప్ ను అందజేయడం గొప్ప మానవీయ కోణమని తెలిపారు.స్కాలర్షిప్ అందుకున్న విద్యార్థినులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. సమాజంలో మహిళలు ఉన్నత లక్ష్యాన్ని



ఏర్పరచుకొని ఆర్థికంగా స్థిరపడాలని తెలిపారు.మలబార్ గ్రూప్ లాభాలలో ఐదు శాతం వరకు సామాజిక సేవ దాతృత్వ కార్యక్రమాలు చేయడం గొప్ప విశేషమన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద విద్యార్థినులకు 3.14 కోట్ల స్కాలర్షిప్ నిధిని ఏర్పాటు చేసి వారి విద్యకు మద్దతుగా నిలవడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ,జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు జ్యోతి,రాజన్న,మధు,సిద్దిపేట మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడ లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంతో పాటు బొల్లారం మున్సిపాలిటీలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిన్నారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ పార్టీ నాయకులతో కలిసి విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర దశా దిశను మార్చిన జాతిపిత కెసిఆర్ అని అభివర్ణిస్తూ జన్మదిన శుభాకాంక్షలు విద్యార్థులతో కలిసి తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోపి గౌడ్, నీలం మోహన్, రమేష్, బ్రహ్మేందర్ గౌడ్, లింగం, ఆసుపత్రి సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు. డిజైర్ సొసైటీలో....బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డిజైనర్స్ సొసైటీలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్త చిన్నారులతో కలిసి బాల్రెడ్డి కేక్ కట్ చేశారు. విద్యార్థులు కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వి.వేణు పాల్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సతీష్, బీరప్ప యాదవ్, సొసైటీ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో కాలనీ రోడ్లపై భారీగా చేరిన నీరు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తి సమీపంలో గల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో కాలనీలోకి భారీగా నీరు చేరింది.ఒక్కసారిగా చేరిన నీటితో స్థానికులు ఆందోళన చెందారు. దాదాపు గడప స్థాయికి నీరు చేరింది. పైప్ లైన్ లీకేజీ జరిగి 40 నిమిషాలు దాటిన మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పైప్ లైన్లను అస్తవ్యస్తంగా వేయడంతోనే సమస్య తలెత్తిందని స్థానికులు చెబుతున్నారు. వేసవి సమీపిస్తున్న వేళ పెద్ద ఎత్తున పైప్ లైన్ లీకేజీ జరిగి తాగునీరు భారీగా కాలనీ రోడ్లపైకి చేరడంతో స్థానికులు సంబంధిత కాంట్రాక్టర్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించి తాగునీటి వృధాను అరికట్టాలని కోరారు.



## గులాబీ బాస్ బర్త్ డే ను మరిచిన బిఆర్ ఎస్ కొండాపూర్ మండల నాయకులు



కొండాపూర్ మేజర్ న్యూస్: మాజీ సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ అధినేత బర్త్ డే ను మండలం పార్టీ శ్రేణులు మర్చిపోవడం కెసిఆర్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. మాజీ సీఎం కేసీఆర్ బర్త్డే రాష్ట్రవ్యాప్తంగా సంగారెడ్డిలో సదాశివపేట లో నిర్వహించినప్పటికీ కొండాపూర్ మండలంలో కీలక నేతలు మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీకి జిల్లా నేతలు ఉన్న కొండాపూర్ మండలంలో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపి దేవాలయాల్లో పూజలు చేయకపోవడం గమనార్హం. మండలంలోని గ్రామాల్లో మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు చేయకపోవడం పై బిఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## కె సి ఆర్ జన్మ దిన సందర్భంగా మారెమ్మ తల్లి దేవాలయం లో పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా దుబ్బాక మున్సిపాలిటీ చేర్వాపూర్ లో శ్రీ మారెమ్మ తల్లీ దేవాలయం లో కెసిఆర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మూర్తి శ్రీనివాస్ రెడ్డి ఆస యాదగిరి ఆస స్వామి పల్లె రామస్వామి గౌడ్ మల్లేశం గౌడ్ మూర్తి నారాయణ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకొని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని రాబోయే కాలంలో మళ్లీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థులకు పరికరాల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో సోమవారం పిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వాణి దంపతుల వివాహ మహోత్సవం సందర్భంగా పిఎన్ఆర్ ట్రస్ట్ పుట్టి రాజు ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థిని, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాత్ చేతుల మీదుగా పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని, గ్రామానికి, పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు పుట్టి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమేష్ రెడ్డి, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ అల్లాడి వెంకటి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి, సుందర్ సింగ్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, సాకేత్ రెడ్డి, వినయ్ సాగర్, పోచమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నంగునూరు సీతారామచంద్రస్వామి కళ్యాణం



మేజర్ న్యూస్,నంగునూరు: నంగునూరులోని తోకల కొండ పై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చివరి రోజు సీతారాముల కళ్యాణం సందర్భంగా సోమవారం స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాన్నం గ్రామ పురోహితులు అదిరాల సాయినాథ్ శర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని చివరి రోజు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాధ వితరణ చేశారు, స్వామి వారి కళ్యాణంకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు, సీతారాముల కళ్యాణం తిలకించేందుకు మండల ప్రజలే కాకుండా కోహెడ, హుస్నాబాద్, దూల్మిట్ట, మద్దూర్, చేర్యాల, కొండపాక, సిద్దిపేట మండలాల నుంచి భక్తులు తరలివచ్చి తమ మొక్కలను చెల్లించుకున్నారు .ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్,నాయకులు మెతుకు హన్మంత రెడ్డి,కోల సతీష్ గౌడ్,ఉల్లి చిన్న మల్లయ్య, మంత్రి రాం రెడ్డి,గాడి పల్లి మల్లారెడ్డి, గోనెపల్లి శివ,బాల పోచయ్య, శ్రీధర్ గౌడ్, , ప్రజలు పాల్గొన్నారు.

## నేడు బొల్లారంలో విద్యుత్ అంతరాయం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పారిశ్రామికవాడలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రామకృష్ణారెడ్డి, ఏడిఈ మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు.సబ్ స్టేషన్ 3లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఓల్డ్ విలేజ్ జ్యోతి నగర్, ట్యాంక్ ఏరియా అదాసద్ బీసీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## "ములుగు" జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన : గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ములుగు ప్రొబిషనరీ ఎస్ఐ సమత

**● అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు ● సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది ● మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత ● భారతదేశంలో అమలైతున్న నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

గజ్వేల్ మేజర్ న్యూస్: ఈ సందర్భంగా రూరల్ సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూలి చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343



మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435 హైదరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 9440700906, 040-27852246 ఫోన్ చేసినచో మరియు (ఫేస్ బుక్, ఎస్ డి పిటిఎస్ షి టిమ్,)(మెయి ల్,sdptsheteam@gmail.com), సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఉదయ భాస్కర్, మరియు ఉపాధ్యాయులు, ములుగు ప్రొబిషనరీ ఎస్ఐ సమత, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ మహేష్, భరోసా సెంటర్ సిబ్బంది సోనీ, వినోద తదితరులు పాల్గొన్నారు.

# బోర గుండు కుంట చెరువు కనుమరుగ

**● లోపంతో కుకునూరుపల్లి మండల పరిధిలోని మెధినిపూర్ గ్రామలో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ● చెరువు కుంటలను ఆక్రమిస్తూ సాగు చేస్తున్నారు. ● ఆక్రమణదారులు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ● ఆక్రమించుకోవడంతో ఆగ్రామంలో సాగు,అందిస్తు భూగర్భ జలాలను అడుగంటకుండా కాపాడుతున్న చెరువులు,కుంటలు కనుమరుగవుతున్నాయి. ● ఆక్రమణకు గురవుతున్న చెరువులు,కుంటలను కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు**





కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలంలోని మెడినీపూర్ గ్రామంలో వ్యవసాయ రైతులు సాగు, భూగర్భ జలాలు అడుగంటకుండా ప్రజల అవసరాల కోసం పూర్వకాలంలో ఏర్పాటు చేసిన గొలుసు కట్టు కుంటలన్నీ మాయమైపోతున్నాయి.గ్రామంలో బోర గుండు కుంట చెరువు133సర్వే నంబర్1.27విస్తీర్ణం,ఇప్పుడు కుంట యొక్క రూపురేఖలు మారిపోయాయి.ఇష్టానుసారంగా ఒక రైతు కుంటలను ఆక్రమించుకొని చదును చేసి సాగు చేసుకుంటున్నారు.అడిగే వారు,అడ్డుకునేవారు అంతకన్న లేకపోవడంతో ఇష్టానుసారంగా కుంటలను ఆక్రమిస్తున్నారు.చెరువులు,కుంటల పక్కన ఉన్న ఓరైతు తమ భూములను ఆనుకుని ఉన్న గొలుసుకట్టు చెరువులు,కుంటలను వారి భూముల్లో కలుపుకుని సాగు చేస్తున్నారు.దీనివల్ల కుంటల, చెరువుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది.దీనివల్ల వర్షాకాలంలో చెరువులు,కుంటలలో నీళ్లు నిలువని పరిస్థితి ఏర్పడుతుంది.తద్వారా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. కుంటలు,చెరువులలో నీళ్లు ఉన్నప్పుడు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి. గతబిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా నూతన మత్తడి నిర్మాణం పనులు చేపట్టారు.ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణకు గురవుతున్న గొలుసు కట్టు చెరువు,కుంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. బోర గుండు కుంట చెరువు,వెంటనే విస్తీర్ణం యొక్క హద్దులను నిర్ణయించి ఆక్రమణకు గురికాకుండా చేయాలని మెదినీపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆపదలో ఉన్న నిరుపేద దళిత కుటుంబానికి ఆపన్నహస్తం

గజ్వేల్ మేజర్ న్యూస్ :కెసిఆర్ జన్మదినం సందర్భంగా తండ్రిని కోల్పోయిన చిన్నారులకు 72వేల రూపాయల పోస్టల్ డిపాజిట్లని అందించిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మాదాసు శ్రీనివాస్. గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు బండారి రవీందర్ గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. రవీందర్ కు భార్య అనిత 6సంవత్సరాల లోపు ముగ్గురు కుమార్తెలు స్నేహిత ,6 లౌక్యశ్రీ,4 రిశిక, 2 ఉన్నారు. రెండు నెలల క్రితం రవీందర్ తండ్రి మల్లయ్య సైతం మరణించడంతో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది.దీనావస్థలో ఉన్న ఈ కుటుంబానికి తెలంగాణ సాధకుడు కారణజన్ముడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు గారి పిలుపు మేరకు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు ఒక్కొక్కరికి 24వేల రూపాయల చొప్పున పోస్టల్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను చిన్నారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ లియాదవరెడ్డిలి , లి , గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక త్యాగలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు ఉండకూడదని, వ్యవసాయాన్ని పండగగా మార్చాలని పదేళ్ళు కెసిఆర్ తీవ్రంగా కృషి చేసి రైతుకు అండగా నిలిచాడని, కానీ నేటి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఈ సంవత్సర కాలంలో గణనీయంగా రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అవుతుందని రాబోయే రోజుల్లో తిరిగి మళ్ళీ కెసిఆర్ నిర్లక్ష్యానికి గురవుతున్న అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపే విధంగా ఆయనకు భగవంతుడు అన్ని రకాల శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాధించాలని కోరారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి సహృదయంతో ఆదుకున్న కెసిఆర్ గారికి, మాదాసు శ్రీనివాస్ రవీందర్ భార్య అనిత, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ ఛైర్మన్ జక్యుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, సినియర్ నాయకులు, ఊడేం కృష్ణా రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణా గౌడ్, మద్ది రాజిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు స్వామి, రమేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, విష్ణు రెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ కో అప్షన్లు, డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేల్లాపూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ వీరుడు తెలంగాణ రాష్ట్ర మొట్ట మొదటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టిన రోజు సంధ్బంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపల్ చెల్లాపూర్ లో బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి ఒగ్గు రాములు కేసీఆర్ జన్మదిన వేడుకలను చెల్లాపుర్ లో ఘనంగా నిర్వహించారు. గోనేపల్లి సంజీవరెడ్డి.గ్రామములో ఉన్న గాంధీ విగ్రహం వద్ద కేకు ను కట్టు చేసి పలువురికి కేకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ చరిత్రలో ఓ పెద్ద పేజీ కేసీఆర్ తెలంగాణ దేవుడు అని పొగిడారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అద్యక్షులు దుబ్బాక రవి కంకణాల దేవయ్య,బూత్ అద్యక్షులు భైండ్ల నర్సింలు చెరుకు దేవరాజు నాయకులు నిఖిల్ రాజేష్ గలయ్య దేవరాజు శ్రీకాంత్ రవి బాలకిషన్ నరేష్,కేసీఆర్ అభిమానులు మల్లయ్య రామయ్య,వెంకట్ రెడ్డి మదర్ భూపతి రెడ్డి లచయ్య సుధాకర్ యాదయ్య,స్వామి జనయ తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ పట్టణ కేంద్రములో కే సి ఆర్ జన్మ దిన వేదికలు

### ఘనంగా నిర్వహించిన బారతీయ రాష్ట్ర సమితి నాయకులు



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు బి ఆర్ ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా దుబ్బాక మున్సిపల్ తెలంగాణ సర్కిల్లో ఆ మహనీయుని జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆ మహనీయుని గుర్తు చేసుకుని ఒక్కరికొకరు కేక్ తినిపించుకోవడం జరిగింది ఆ తర్వాత వంద పడకల ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాగణపతి ఆలయంలో మాజీ జెడ్పిటిసి ప్రత్యేక పూజలు

### కెసిఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ప్రత్యేక పూజలు



గజ్వేల్ మేజర్ న్యూస్: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని గజ్వేల్ మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం తమిళనాడులోని అరుణాచలం మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, కెసిఆర్ ను మళ్ళీ త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి చూడాలని తెలంగాణ ప్రజల ఆకాంక్షను తీర్చాలని అరుణాచల ఈశ్వర భగవంతుని సన్నిధిలో కోరుకోవడం జరిగింది.

## బంజారా సమాజానికి సద్గురువు'సంత్ సేవాలాల్ మహారాజ్' 286వ జయంతి ఉత్సవం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: బంజారా సమాజానికి సద్గురువు'సంత్ సేవాలాల్ మహారాజ్'అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం ,మహాభోగ్ భండారో కార్యక్రమం సోమవారం ఉదయం మెదక్ పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గోని బంజారా సంప్రదా యాల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం మనందరికీ ఆదర్శ ప్రాయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంతి నిర్వహణకు గతంలో కంటే అత్యధిక నిధులు కేటాయించడం.సేవా లాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం సమాజ హితం కోసం ఆదర్శవంతమైన జీవితం గడిపిన సంత్ సేవాలాల్ మహారాజ్ వారి సేవలను కొనియాడారు.

బంజారా సాంస్కృతి సాంప్రదాయాల నృత్యాలు అలరించాయని బంజారా సంస్కృతి సాంప్రదాయాలు పది కాలాలపాటు పదిలంగా ఉంచుకోవాలని , బంజారా జాతికి చెందిన ఎంతోమంది ఉద్యోగులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారంటే దీని వెనుక వారి కృషి పట్టుదలఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్పీ డివో శశికళ సంబంధిత బంజారా గిరిజన సంఘం నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్: పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి, శివాలయం దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమంలో ఎంఎల్ఏ జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం తెల్లాపూర్ లో నూతనంగా నిర్మించిన బీరప్ప, మల్లన్న స్వామి దేవాలయాల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు విరాళంగా అందించామని తెలిపారు. దేవాలయాలతో పాటు మసీదులు, చర్చిలను సైతం నిర్మించామని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలు సంపూర్ణ సహకార అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఉమేష్, రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, మల్లారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తాజా మాజీ కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ భ్రమరాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి గంగ స్నానం చేయించారు. ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు తట్టు వస్త్రాలు అందజేశారు. ఉదయం 11:45 నిమిషాలకు స్వాతి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమున శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వీరశైవ ఆగమం ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు సిద్దాపురం శివప్ప వైదిక నిర్వహణలో అర్చకులు మఠం శివకుమార్, సిద్దాపురం భద్రప్ప లు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం దంపతులు వధూవరుల తరపున కళ్యాణాన్ని జరిపించారు. మహిళలు అమ్మవారికి మోడీ బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సత్రంలో పాత రాములు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తుల శివనామ స్మరణతో రామాచల క్షేత్రం మార్మోగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి ఆలయ డైరెక్టర్లు ఇమ్మడి శోభ పురుషోత్తం రెడ్డి, బ్రహ్మాచారి, సాంబయ్య, మల్లేశం, సరీరామ్, దేవస్థానం మాజీ చైర్మన్ నల్లగొప్పుల రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోల సాయిలు, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ వఙ్రోజు శంకరాచారి, ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయులకు బేడీలు వేస్తుంటే ప్రధాని మోడీకి ట్రంప్ మర్యాదలంటారా?

- కుల మతాల పేరిట లబ్ధి పొందుతున్న బిజెపి బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేసిన కాంగ్రెస్ పార్టీకి కులం, మతం అంటగడతారా...?
- దేశ ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే రాహుల్ గాంధీ కులం, మతం : డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : భారతీయులకు బీడీలు వేసి తన్ని తరిమేస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మర్యాదలంటూ బిజెపి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన గజ్వేల్ లో మీడియాతో మాట్లాడారు. లక్షలాది రూపాయల అప్పుచేసి అమెరికా వెళుతున్న యువత, విద్యార్థులపై కొత్త కొత్త అంక్షలు విధిస్తూ వేధిస్తున్న ట్రంప్ ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి అమెరికాకు వత్తాసు పలకడం ఆ పార్టీ నైజాన్ని బయటపెడుతోందని ఆక్షేపించారు. కుల గణన చేపట్టి రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగా, జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ను రాహుల్ గాంధీ కులం, మతం పేరిట విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే స్వాతంత్ర్య ఉద్యమం తో పాటు బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేసిన కాంగ్రెస్ ఏ కులం, మతానికి మద్దతు పలకదని, కుల మతాలకు అతీతంగా దివంగత ఇందిరా, రాజీవ్ గాంధీలు పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయగా, అదే బాటలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. గాంధీల కుటుంబం గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్న బిజెపి నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దేశాన్ని అప్పులపాలు చేసిన బిజెపి రూ 125 లక్షల కోట్ల అప్పును దేశ ప్రజల నెత్తిన రుద్దినట్లు చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో దేశంలో పేద, మధ్యతరగతి ప్రజల పూట గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో కుల గణనలో పాల్గొనని బిఆర్ఎస్ నేతలు తప్పుల తడకగా ఉందని పేర్కొనడంతో పాటు బీసీలను తప్పుదో పట్టించే విధంగా మాట్లాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కెసిఆర్ కుటుంబం కోసమే కుల గణన మరోసారి నిర్వహిస్తుండగా, ఇప్పుడు కూడా తమ వివరాలు బయటపడొచ్చనే భయంతో పాల్గొనే అవకాశం లేదని వివరించారు.

## బైకును ఢీ కొట్టిన బస్సు వ్యక్తి మృతి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులోని లోతు వాగు కు సుమారుగా 200 మీటర్ల బైకు ఢీ కొట్టిన బస్సు మృతుడు అయినటువంటి బసవన్న గారి రాజేందర్ తండ్రి లేట్ రామచంద్రయ్య 26 సంవత్సరాలు కులం మున్నూరు కాపు వృత్తి ప్రైవేట్ జాబ్ గ్రామం కన్నారం ఆమ్లెట్ ఆఫ్ మహమ్మద్ నగర్ నిన్న తేదీ 16 .02.2025 నాడు ఉదయం అందాగా ఎనిమిది గంటలకు తన సొంత పనుల నిమిత్తం తన యొక్క పల్సర్ బైక్ నెంబర్ %ూ 35జు%6579 గలదానిపై మెదక్ వెళ్లి పనులు ముగించుకొని తిరిగి కన్నారం గ్రామానికి వెళుచుండగా మార్గమధ్యలో కొల్చారం గ్రామ శివారులోని లోతు వాగు కు సుమారుగా 200 మీటర్ల దూరంలో కి రాగానే ఎదురుగా అనగా హైదరాబాద్ వైపు నుండి ఆర్టీసీ బస్సు నెంబర్ %ూ 08 ఖం% 2346 గలదాని డ్రైవర్ తన బాసును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బైకులు ఢీకొనడంతో ఎగిరి రోడ్డుపై పడగా ఎడమవైపు తలపై ఎడమ చేయి భుజంపై ఎడమ కాలుపై కుడి చెయ్యి పై మరియు కడుపుపై అతిగా గాయములై అక్కడికక్కడే మరణించినాడని మృతుడి మేనమామ ఆకు పడాల సిద్ధిరాములు సన్నాఫ్ వెంకటయ్య వయసు 53 సంవత్సరాలు గ్రామం చందాపూర్ చిన్న శంకరంపేట్ మండల్ మెదక్ జిల్లా వారు ఫిర్యాదు ఇవ్వగా కొల్చారం ఎస్ఐపి ఘటన స్థలానికి వెళ్లి మొహమ్మద్ గౌస్ ఎఫ్ఐఆర్ నమోదు పరిచి పరిశోధన ప్రారంభించడమైనది.

## తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్

### జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



దుబ్బాక/అక్బర్ పేట భుంపల్లి సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి కాల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అక్బరుపేట మాజీ సర్పంచ్ బుచ్చయ్య మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ చిట్టాపూర్ మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య నాయకులు బోయ శ్రీనివాస్ పాపని సురేష్ వడ్ల ప్రభాకర్ అయితం శ్రీనివాస్ ఎర్రోళ్ల రాజు బోరేం రాజేశ్వర్ నందాల కిషన్ జిడిపల్లి సురేష్ కిషన్ ప్రభాకర్ రావు ఖాజీపూర్ పర్శరాములు చిరంజీవి పంజా జయరాజ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఆడివో తనిఖీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...హత్నూర తహసీల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి.అక్రమ మట్టి తవ్వకలపై వస్తున్నా పిర్యాదు లో భాగంగా సోమవారం హత్నూర తహసీల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి. అక్రమ మట్టి రవాణా చెసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు. కార్యాలయంలో ప్రతి ఒక్క విభాగం క్షుణంగా తనిఖీ చేసి కార్యాలయం కు వచ్చే ప్రతి ఒక్కరికి జవాబు దారి విధంగా ఉండాలి అని ఉద్యోగలను హెచ్చరించారు. భూమి సమస్య లు గాని విద్యార్థుల కులం ఆదాయ సర్టిఫికెట్ జారిలో అలసత్వం వహించరాదు అని నాయబ్ తహసీల్దార్ దావూద్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ డి ఓ గారి వెంట తహసీల్దార్ ఫర్వీన్ షేక్ గారు, గర్ధవర్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట మండల పార్టీ తరఫున తెలంగాణ సాధించిన ఉద్యమనేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, చింత ప్రభాకర్ నాయకత్వం వర్ధిల్లాలి అని పలువురు మండల కార్యకర్తలు నినాదాలు చేస్తూ నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత ఉద్యమ నేత పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు. తొలి ముఖ్యమంత్రిగా పదేళ్లు రైతులకు తెలంగాణ ప్రజలకు అన్ని వర్గాల వారికి ఎనలేని సేవలను అందించిన కెసిఆర్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. అలాగే మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సుస్థిరమైన పాలనను అందించాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు కూడా మళ్లీ కేసీఆరే కావాలని కోరుకుంటున్నారన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య, తాజా మాజీ ఎంపీటీసీలు మాధవరెడ్డి, సుధాకర్, అల్లం లలిత, సంతోష్ గౌడ్, రాములు, అహ్మద్, తాజా మాజీ సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, నల్లల్ల కుమార్, అశోక్, సలావుద్దీన్, రాములు, శ్రీనివాస్, సిద్దన్న, శేఖర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, డైరెక్టర్ విఠల్ రెడ్డి, అరిఫోద్దీన్, నాయకులు యాద గౌడ్, అక్షయ్ కుమార్, శివకుమార్, ప్రసాద్ గౌడ్, నాగేష్ కురుమ, శంభు ప్రసాద్, మనోహర్, రమేష్,అంజన్న, రాచన్నస్వామి, చంద్రయ్య, మణయ్య,అశోక్, నర్సింలు, చోటు మియా, నబీసాబ్, వీరయ్య, తొంటరాజు, శ్రీరాములుగౌడ్, శ్రీశైలం, నరసింహులు, రవి గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మంగలి విట్టల్ గత వారం రోజుల క్రితం వారి ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగమైంది ఆ విషయాన్ని తెలుసుకున్న మండల టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్ 5000 రూపాయలు మరియు మండల టిఆర్ఎస్ యువ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ 5000 రూపాయలు ఆ కుటుంబాన్ని పరామర్శించి మంగలి విట్టల్ కు వారి వంతుగా కుటుంబానికి 10000 రూపాయలు సహాయం చేయడం జరిగింది మానవత్వం చాటుకున్న నాయకులు మంగలి విట్టల్ కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు బస్వరాజ్ పటేల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అంజన్న, మల్లు పటేల్, దత్తు పటేల్, దిగంబర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ గ్రామ పెద్దలు పందరి నాథ్ రావు పాటిల్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా సోమవారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అలాగే మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఖేడ్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వృక్షఅర్చన కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు అనంతరం పేషెంట్లకు పండ్లు మరియు బన్ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిడెంట్ రమేష్, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, నాగలిగిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, టిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ మండల పార్టీ ఉపధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ ఎంపీటీసీ



ముజామిల్, జిల్లా నాయకులను చింతల గీతారెడ్డి, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్లు వెంకటేశం, రాజు సల్మాన్, మాజీ ఉప సర్పంచ్ సిద్దు, నాయకులు ఉబెద్, లక్ష్మణ్ నాయక్, సర్దార్ నాయక్, అశోక్ రెడ్డి, ఆబ్బు పటేల్, చింటు నరేష్, బంగారు రాజు సాయియాదవ్, శివశంకర్, రాములు, సంతోష్ సమీ జ్ఞానేశ్వర్, మచ్చేందర్, మల్లేశం, రమేష్, ఇమ్రాన్, నర్సింలు, ఇస్మాయిల్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని శౌకత్ పల్లి గ్రామానికి చెందిన దేశెట్టి గంగవ్వ(80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, సోమవారం మృతురాలి దశదినకర్మకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజు, దేశెట్టి ఆశయ్య,దేశెట్టి మల్లేశం, సంపంగి కనకరాజు ఓల్లపు లింగం,మామిడి మల్లేశం, దేశెట్టి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జయంతి వేడుకలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 71 వ జయంతి వేడుకలను సోమవారం రోజున మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ మాట్లాడుతూ ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని రామగౌడ్ తెలిపారు. తెలంగాణ జాతిపిత కేసిఆర్ అని రామ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు రాజు, మాజీ ఉపాధ్యక్షుడు నవీన్, బి ఆర్ఎస్ నాయకులు దుర్గా రెడ్డి, మహిపాల్ రెడ్డి, కాంతారావు, నాయికోటి రాజు, పోల నవీన్ కుమార్,సందీప్ కుమార్, అమర్ సింగ్, అల్మాయిపేట ఎల్లం, శివ మండల పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు




రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో సోమవారం కొండాపూర్ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామస్తుల సహకారంతో బోనాల కొండాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడతామన్నారు. ఆ లక్ష్మీనరసింహస్వామి కృపతో గ్రామ ప్రజలందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి, దయాకర్, ముత్యాల మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,పెంటయ్య,సిద్ధ రాములు,భాస్కర్ గౌడ్,మైపాల్, బైండ్ల నందు, రాములు గౌడ్,కైలాష్, అక్కల నవీన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద టెండర్లు వాయిదా



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల పరిధిలోని తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద సోమవారం రోజున జరగనున్న టెండర్లు వాయిదా వేయడం జరిగిందని ఆలయం ఈవో రంగారావు పర్యవేక్షకులు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రోజున 12 గంటలకు టెండర్లకు ఆహ్వానించగా టెండర్ దారులు డిపాజిట్ చేసే సమయంలో గ్రామస్తులు గత సంవత్సరంలోని బాకీలు అదేవిధంగా పాత బాకీలు వస్తువులు అయ్యేంతవరకు టెండర్లు వాయిదా వేయాలని కొంతవరకు గొడవకు దిగారు, అందరి కోరిక మేరకు ఈవో రంగారావు టెండర్లు వాయిదా వేశారు. అనంతరం రంగారావు మీడియాతో మాట్లాడుతూ 2024 -25 సంవత్సర నాలుగు షాపులు మరియు టెంట్ హౌస్ బాకీలు నాలుగు లక్షల 90 వేల రూపాయలు ఉన్నాయని అదేవిధంగా పాత బాకీలు సైతం ఎక్కువగా ఉన్నాయని గత సంవత్సరం బాకీలు ఉన్నవారు వారం లోపు గడువు అడగడం జరిగిందన్నారు. వారికి గడువు ఇస్తూ పాత బాకీలు ఉన్నవారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయం టెండర్లు ఈనెల 24వ తేదీన సోమవారం రోజున నిర్వహించడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి గ్రామ ప్రముఖులు గోపాల్ రెడ్డి , మల్లేశం శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సాయిలు గ్రామ పెద్దలు చిన్నలు టెండర్ దారులు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.